# ముంచంగిపుట్టులో 55మందికి క్రొత్త పెన్షన్లు



ఎంపిడిఓ వి సత్యనారాయణ మూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 11.**మండలంలో 23 పంచాయతీల పరిధిలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లు 55 మందికి మంజూరు చేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో వి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన వారిని పెన్షన్ల దరఖాస్తు పరిశీలించిన తరువాత పెన్షన్ దారులని గుర్తించి మండలంలో 55 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. కొత్తగా మంజూరు అయినా వాటి వివరాలు.. పంచాయితీల వారిగా బాబుసాల-2, బంగారుమెట్ట-4, బరడ-3, బుసిపుట్టు-1, దారేల-5, జర్జుల- 4, జోలపుట్టు- 1, కరిముఖిపుట్టు - 5, కీలగడ- 2కించాయిపుట్టు 5కుమాడ 2మాకవరం 5పెదగూడ-2, సుజనకోట-3, తో పాటు ఏనుగురాయి పంచాయితీలో 11 మందికి కొత్త పెన్షన్లు మంజూరు అయింది అన్నారు. భర్త చనిపోతే భార్యకు అలాగే భార్య చనిపోతే భర్తకు పెన్షన్. ఈ విధంగా మండలంలో 55 మందికి కొత్త పెన్షన్లు మంజూరు అయ్యిందన్నారు.


పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధిత అధికారు లకు దిశానిర్దేశం జిల్లా కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూన్ 11** :రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 13 వ తేదీన విశాఖ లో పర్యటించనున్న నేపథ్యంలో సంబం ధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. నోవోటెల్, వీఎంఆర్డీఏ డెక్ భవనం, వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ అజిత ఇతర అధికారులతో కలిసి బుధవారం సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ప్రాథమిక సమాచారం మేరకు బుధవారం ఉదయం మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ ఆధ్వర్యంలో నోవాటెల్ హెూటల్లో రెన్యువబుల్ ఎనర్జీ వర్క్ షాప్ జరగనుండగా, మధ్యాహ్నం అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరగనుంది. అనంతరం వీఎంఆర్డీఏ పరిధిలో నూతనంగా నిర్మించిన డెక్ భవనం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్స వాలు జరగనున్నాయి. అక్కడే కొన్ని పారిశ్రామిక సంస్థలు, ఐటీ సంస్థలతో ఒప్పందాలు (ఎంవోయూ) జరగనున్నాయి. తదుపరి వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాకు చేరుకొని వివిధ పరిశ్రమలకు సంబంధించి శంకుస్థాపనలు, పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహిం చనున్నారు. ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానున్న వేదికలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## చింతపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి శూన్యం

కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైతులు డిమాండ్.





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 11: -** మూడు మండలాలకు చెందిన చింతపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు శిథిల అవస్థకు చెరువలో ఉంది

మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదే పదే పాలకవర్గాలు మారినా, నాయకులు మారిన మార్కెట్ యార్డులో అభివృద్ధి మాత్రం శూన్యంగానే కొనసాగుతోందని రైతులు వాపోతున్నారు. గతంలో మావోయిస్టుల చేతిలో ధ్వంసమైన మార్కెట్ యార్డు ఇప్పటికీ శిథిలంగా మిగిలిపోయింది. కూలిపోయిన భవనాలు, పాడుబడిన నిర్మాణాలు, కనీస సమావేశాలకైనా సదుపాయాల్లేని పరిస్థితి అక్కడ గల ప్రాంతీయ రైతుల ఆవేదనను పెంచుతోంది. పదవులు చేపట్టిన మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు భవనాల పురోగతిపై పటిష్ట చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మార్కెట్ యార్డుకు నిధులు మంజూరవుతున్నాయా మంజూరైతే అవి ఎలా వినియో గమవుతున్నాయన్నది గిరిజన రైతులకు ప్రశ్నగా మారింది. గడచిన ఆరు దశాబ్దాల్లో గిరిజన పంటల ప్రోత్సాహానికి, రైతుల అవగాహనకు ఒక్క కార్యక్రమం కూడా జరగలేదని వాపోతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిన పాలకవర్గం, వర్షానికి కారుతున్న షెడ్లకు సైతం మరమ్మత్తులు చేయకపోవడం గిరిజన రైతుల్లో మరింత నిరాశను నింపుతోంది. శిథిల దశకు చేరిన చింతపల్లి మార్కెట్ యార్డును పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం చొరవ చూపి, మార్కెట్ కమిటీకి నిష్క్రియంగా ఉన్న అధ్యక్ష, ఉపాధ్యక్షుల స్థానాల భర్తీ జరిపి, మూడు మండలాల గిరిజన రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సమగ్రమైన గిరిజనాభివృద్ధికి పీఎం జుగా



- కేంద్ర ప్రభుత్వ పథకాలతో గిరిజన సాధికారిత
- 518 గ్రామాలలో పీఎం జుగాపై అవగాహన
- జిల్లా, మండల స్థాయిలో కమిటీలు
- ఈనెల 15 నుండి 30 వరకు గ్రామ సభలు
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి పెన్ పవర్,జూన్ 11:** సమగ్ర గిరిజనాభివృద్ధే లక్ష్యంగా ప్రధాన మంత్రి దర్తీ అభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (పీ ఎం జుగా) జనజాతీ ఆదివాసీ న్యా మహా అభియాన్ (పి ఎం జన్మన్) పీ ఎం జన్మన్ పై ఈనెల 15 నుండి 30 వ తేదీ వరకు గిరిజనులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సమగ్రమైన గిరిజనాభివృద్ధికి పీ ఎం జుగా దోహద పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో గిరిజన సాధికారతకు కృషి చేస్తామని చెప్పారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అముల చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలపై చైతన్యవంతం చేస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో అత్యంత వెనుకబడిన గ్రామాలను గుర్తించి ప్రత్యేక సదస్సులు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్దిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందిస్తామని స్పష్టం చేసారు. పాడేరు మండలంలో 260 గ్రామాలు, రంపచోడవరం లో 211 గ్రామాలు, చింతూరు డివిజన్లో 57 గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తామన్నారు. 60 వేల గృహాల నుండి సుమారు 2 లక్షల మందికి లబ్ది పొందుతారని అన్నారు.

**జిల్లా స్థాయిలో పరిపాలనా కమిటీలు ఏర్పాటు:**

అర్హులైన లబ్దిదారులను గుర్తించిన ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వ పథకాలను అమలు తీరును పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో పరిపాలనా కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షులు, కన్వీనర్లుగా పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు సభ్యులుగా గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఏ, ద్వమా, పంచాయతీరాజ్, పి ఐయు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవహరిస్తారన్నారు. ఎపి ఇపిడి ని యల్ అధికారులు సభ్యులుగా

**మండల స్థాయిలో కమిటీ:**

ఎంపిడి ఓ (చైర్మన్ ) కన్వీనర్లుగా సహాగిరిజన సంక్షేమాధికారులు, ఎం ఇ ఓలు, వెలుగు, ఉపాధిహామీ ఎపిఓలు, సిడిపి ఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు, అన్ని శాఖ ల ఇంజనీరింగ్ అధికారులను సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు.

**లబ్దిదారాలకు అందిస్తున్న సేవలు:**

లబ్దిదారులకు ఆధార్కార్డులు రిజిస్ట్రేషన్లు, పి ఎం జన్ ధన్ బ్యాంకు ఖాతాలు తెరవడం, కొత్త గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు, కిసాన్ కార్డులు, కులదృవీకరణ పత్రాలు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, పోషన్ అభియాన్ నమోదు, 123 రకాలు కార్యక్రమాలు అమలు చేసి గిరిజనులకు లబ్ది కూరుస్తామన్నారు.

**రూ. 6896 లక్షల వ్యంతో 22 వసతి గృహాలు మంజూరు:**

పాఠశాలలకు దూరంగా ఉన్న గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజన సదుపాయాలు వసతి సౌకర్యాలు కల్పించడానికి జిల్లాకు 22 హాస్టల్సు మంజూరయ్యాయన్నారు. సర్వ శిక్షా అభియాన్ కింద 11, గిరిజన సంక్షేమ శాఖ నుండి 22 హాస్టల్సు మంజూరయ్యాయని చెప్పారు. 50 నుండి 100 విద్యార్థులకు వసతి సౌకర్యం కలుగుతుందన్నారు. హాస్టళ్ల ఏర్పాటుకు ఎస్ ఎస్ ఏ కింద రూ.6896 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. 84 గ్రామాలలో 3863 విద్యార్థులకు లబ్ది చేకూరు తుందన్నారు.

**రూ. 2 కోట్లతో గిరిజన మల్టీపర్పస్ మార్కెటింగ్ కేంద్రాలు:**


పాడేరు డివిజన్లో రూ.1కోటి వ్యయంతో, రంపచోడవరం డివిజన్ మారేడుమిల్లి మండలం అకుమామిడి కోట గ్రామంలో రూ. 1 కోటి వ్యయంతో గిరిజన మల్టీపర్పష్ మార్కెటింగ్ కేంద్రాలు మంజూరయ్యాయన్నారు.

**అటవీ హక్కులు కల్పన:**

పాడేరు డివిజన్ లో 189103 ఎకరాల అటవీ భూములను 112873 మందికి పట్టాలు పంపిణీ చేసామని చెప్పారు. రంపచోడవరం డివిజన్లో 25,145 మంది హక్కుదారులకు పట్టాలు పంపిణీ చేసామన్నారు. పాడేరు డివిజన్లో 2 వేల మందికి రంపచోడవరం డివిజన్ 1496 మందికి పట్టాలు పంపిణీ చేయవలసి ఉందన్నారు. 1550 మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.గ్రామాలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి వీడియో, ఆడియోల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని సామాజిక వర్గాలను, స్థానిక ప్రజా ప్రతినిధులను, గ్రామైఖ్య సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేస్తామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా సింహాచలం కి ఘన నివాళి



**గాజువాక :పెన్ పవర్,జూన్ 11:**స్థానిక శాసనసభ్యుడు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ శాసనసభ్యుడు, కార్మిక నేత పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న 73 వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డి వెంకట అప్పారావు గుంటపల్లి ప్రసాద్ 73 వార్డ్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామవరం గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత ముఖాముఖీ





**పాయకరావుపేట, పెన్ పవర్, జూన్ 11:**అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలో హెూం మంత్రి వంగలపూడి అనిత 'ముఖా-ముఖీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తుల ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.చిన్నారులకు చాక్లెట్లు పంచి, వారితో ముచ్చటిస్తూ చిన్నపిల్లలతో సాన్నిహిత్యంగా గడిపారు. గ్రామ ప్రజలతో స్వయంగా మమేకం అయినందుకు నామవరం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుతం ఎన్డిఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. జల్లూరు, పందూరు బ్రిడ్జ్లు త్వరలో పూర్తి కాబోతున్నాయని వెల్లడించారు. రేవుపోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. పాయకరావుపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చేయనున్నట్టు వెల్లడించారు. చంద్రబాబు గారు భవిష్యత్ తరాల కోసం కార్యాచరణ రూపొందిస్తున్నారు అని అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ వల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని వివరించారు. త్వరలో ఇంటింటికీ కులాయి నీరు అందించనున్నట్టు చెప్పారు.నామవరం గెడ్డకాలువను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.

# మహిళా మహిళలపై దాడులను అరికట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం





హుకుంపేట పవర్ జూన్ 11:ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుసా పార్వతమ్మ. ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని వారికి రక్షణ కల్పించాలని కోరుతూ జిల్లా మహిళా నాయకులతో కలిసి డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనలోనే మహిళలపై దాడులు, హత్యాయత్నాలు, అత్యాచారాలు హెచ్చుమీరాయని వాటిని అరికట్టి మహిళలకు రక్షణ కల్పించడంలో మహిళా హోమంత్రి ఉంది కూడా సరైన చర్యలు తీసుకోవడం లేదని, ఇకనైనా రెడ్ బుక్ రాజ్యాంగ పాలన కాకుండా డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం నడిపించాలని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు కురుసా పార్వతమ్మ , పాడేరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశిరాణి , అరకువాలీ నియోజకవర్గ అధ్యక్షురాలు సమిద వెంకటపూర్ణిమ , పాడేరు వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ మరియు జిల్లా వైయస్ఆర్ సిపి ఎంపీటీసీలు, సర్పంచులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం కన్వీనర్ గొండు సీతారాం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 11 :**కెజిహెచ్ లో పిల్లల వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం కన్వీనర్ గొండు సీతారాం కోరారు.కెజిహెచ్ నూతన సూపరింటెం డెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐ.వాణిని ఆమె ఛాంబర్ లో బుధవారం మర్యాదపూర్వ కంగా కలిసి పుష్ప గుశ్చాన్ని అందించి, శాలువా తో సత్కరించారు,అనంతరం ఆసుపత్రిలో బాలల హక్కుల పరిరక్షణతో ముడిపడివున్న వివిధ సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు, ఆసుపత్రిలో పుట్టిన వెంటనే పిల్లల జన్మదిన ధృవీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేస్తున్నప్పటికీ మరింత వేగవంతం చేయాల్సిన ఆవశ్యకతపై ప్రణాళికతో దృష్టిని సారించాలని అన్నారు,ఉత్తరాంధ్ర ప్రదాయినిగా విలసిల్లుతు న్న ఈ ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో పిల్లల వైద్యం కోసం ప్రత్యేక బెడ్లు,వైద్యులు, సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అలాగే ప్రసూతి వార్డులో అనధికార దత్తతలపై అవగాహన పెంపొందించేలా వాల్ పోస్టర్లు, స్టిక్కర్లను అతికించేలా చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం సూపరింటెండెంట్ వాణి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం తన దృష్టికి తెచ్చిన విధంగా తమ ఆసు పత్రి ప్రాంగణంలో బాలల హక్కుల పరిరక్షణ కు,వారి సంక్షేమానికి పూర్తి ప్రాధాన్యతను కల్పిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం ప్రతినిధి కె.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట సన్యాసమ్మపాలెంలో టిబి ముక్తాభారత్ కార్యక్రమం.





**హుకుంపేట పెన్ పవర్ జూన్ 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గడ్డికించు మండ పంచాయితీ పరిధిలో గల సన్యాసమమ్మ పాలెం గ్రామంలో టీబీ ముక్తాభారత్ అభియాన్ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ కృష్ణ క్షయ వ్యాధి గురించి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు షుగరు వ్యాధిగ్రస్తులు మరియు ధూమపానం మద్యపానం సేవించేవారు మరియు గత ఐదు సంవత్సరాలు, అలాగే రెండు వారాలకు మించి పైబడిన దగ్గు, ఉన్నవారు శరీర బరువు తగ్గిన వారు, కఫం పరీక్షలు చేయించుకోవాల్సిందిగా అయన కోరారు. మరియు క్షయ వ్యాధిగ్రస్తుల యొక్క కుటుంబ సభ్యులు లక్షణాలు లేకపోయినా ఎక్స్-రే పరీక్షలు ద్వారా కూడా టీబి ని నిర్ధారించవచ్చని అయన తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ కే సదానందం ఎస్ టి ఎల్ ఎస్ నాగేశ్వర దొర ఫీల్డ్ కోఆర్డినేటర్ ధనరాజ్ ఎమ్మెల్ హెచ్ పి నిర్మల హెల్త్ అసిస్టెంట్ వీర్రాజ్ మరియు ఆశా కార్యకర్తలు అలాగే క్షయ వ్యాధిగ్రస్తులు ఈ కార్యక్రమంలో హాజరు అయ్యారు.

## కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలి.

కళాకారుల సంఘం అధ్యక్షులు అప్పలరాజు డిమాండ్.

**డుంబ్రిగుడ, పెన్ పవర్,జూన్ 11:-** కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలని మన్య సీమ కళాకారుల మండల అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలపై కళాజాత ద్వారా అరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పంచాయతీ గ్రామాలలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2019 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో కళాకారులకు రావలసిన సొమ్ము నిలిచిపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సుమారు ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు కూడా కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించకపోవడం బాధాకరమన్నారు. జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలపై ప్రభుత్వం తరఫున గిరిజనులకు అవగాహన పరుస్తూ కళారూపంలో చూపించడం జరిగిందన్నారు. కళాకారులు కేవలం కలనే నమ్ముకుని కుటుంబమంతా జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గత బకాయి సొమ్ము కళాకారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరోగ్య సంజీవని కింగ్ జార్జ్ హాస్పిటల్":

వైయస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరా జు శ్రీవాస్తవ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 11 :**ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు ఆరోగ్య సంజీవనిలా నిలుస్తున్న కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) గత మెంతో ఘనంగా విలసిల్లిందని..అలాగే వర్తమా నంలో కూడా మీ స్వీయ పర్యవేక్షణలో మరింత గా పురోగతిని సాధించాలని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవా స్తవ ఆశాభావాన్ని వ్యక్తంచేశారు,ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్ కు సూపరిం టెండెంట్ గా నూతనంగా నియమితులైన ప్రము ఖ వైద్యాధికారిణి,డాక్టర్.ఐ వాణిని హాస్పిటల్లో ఉన్న ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ,జ్ఞాపిక,పూలబొక్కేలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలను తెలియజేశారు,ఈ అభినందన వేడుకలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకు లు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, హాస్పిటల్ సిబ్బం ది,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన దారేల సర్పంచ్



- కుమ్మరిపుట్టు రోడ్డు నిర్మాణానికి 75 లక్షలు కేటాయించిన ప్రభుత్వం.
- పాడేరు డివిజన్ టిడిపి నాయకులు, సర్పంచ్ పాంగి పాండురంగస్వామి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 11.**మండలంలో గల దారేలా పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. తారు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుమ్మరిపుట్టు గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 75 లక్షల రూపాయలు విడుదల చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తామని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ప్రభుత్వం నిధులు కేటాయించి పంచాయతీల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హాయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఉన్న అన్ని గ్రామాలకు బీటి రోడ్లుగా వేసే ప్రయత్నం జరుగుతుందని, దానిలో భాగంగానే కుమ్మరిపుట్టు గ్రామానికి 75 లక్షల రూపాయలతో నేడు బీటీ రోడ్డు శంకుస్థాపన చేశామన్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నిధులు కేటాయించి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, టిడిపి నాయకులు మాణిక్యం, గోపాలం, నాగేష్, కుమ్మరిపుట్టు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డుంబ్రిగూడలో వాహనాలు తనిఖీ



**డుంబ్రిగుడ, పెన్ పవర్, జూన్ 11:**-స్థానిక మూడురోడ్ల జంక్షన్ వద్ద బుధవారం స్థానిక పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను ఆపి హెల్మెట్ ధరించని వారికి అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్, రికార్డ్స్ పరిశీలించారు. అలాగే ఆటో కార్లను ఆపి రికార్డులు తనిఖీచేశారు.తప్పనిసరిగా రికార్డులు వాహలనలతో పాటుగా ఉండాలనిచెప్పారు. ఈ పరిశీలన స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్ స్పేటర్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు.

## ఒకటి నుండి ఐదు తరగతిల వరకు ఇసుకల పాలెం లోనే కొనసాగించాలి



**పద్మనాభం. పెన్ పవర్, జూన్ 11 :**మండల కేంద్రమైన పద్మనాభం పంచాయతీ పరిధిలో ఉన్న ఇసుకల పాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గత 50 సంవత్స రాలుగా కొనసాగుతోంది. ఈ పాఠశాలను ఇదే గ్రామంలో కొనసాగించాలని పాఠశాల చైర్పర్సన్ జ్యోతి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావుకు ఆయన నివాసంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో ఇసుకల పాలెం నుండి పద్మనాభం ప్రాథమిక పాఠశాలకు వెళ్లాలంటే సింహాచలం నుండి విజయనగరం పోవు రోడ్డు మార్గం దాటి పాఠశాలకు చేరాలని ఆ వయసు పిల్లలు ఆ పాఠశాలలో చేరడానికి కష్టతరంగా ఉంటుందని వారికి నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని మా పాఠశాలను మా గ్రామంలో ఒకటి నుండి 5వ తరగతి వరకు కొనసాగించాలని ఆమెతోపాటు కొంతమంది గ్రామ్ పెద్దలు కోరారు .

## పరవాడ మండలం జనసేన పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు.



**పరవాడ (పెన్ పవర్ )జూన్ 11:** పరవాడ మండలం జనసేన పార్టీ నూతన కార్యవర్గాన్ని విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు , పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొద్దపు శ్రీను కాసులు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రకటించారు.జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులుగా వెన్నెల నరసింహారావు, వర్రీ పరదేశి నాయుడు,ప్రధాన కార్యదర్శి గా కరణం నర్సింగరావు ,అధికార ప్రతినిధిగా బండారు రాజు,కార్యదర్శులు గా మడక రమణ, పైల దినేష్, గొంతిన రాము , పంది రాజు, ఇందల అశోక్,సంయుక్త కార్యదర్శులు గా మోటూరు హరి,రావాడ శివ కోరుకొండ శ్రీను,,దూడ మసేను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.

## గాంధ్రగెడ్డ సాగు నిరుకోసం రైతులు కష్టాలు

# ప్రభుత్వాలు, అధికారులు ఎందరు మారిన... రైతున్న కష్టాలు మారలేదు.

**గుమ్మలక్ష్మీపురం జూన్ 11.పెన్ పవర్ :**మండలం లో దుడ్డుకలు పంచాయితీ. పరిధిలో గల. లోవలక్ష్మీపురం. కొత్తవలస. విశ్వనాధపురం. దాదుపురం.కొల్లిగూడ. గ్రామాలకు వ్యవసాయ సాగు కు గాంధ్ర గడ్డే దిక్కు. ఈ డ్యాం పూర్తిగా శిథిలావస్థకు చేరింది.ఈ సందర్భంగా రైతులు విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ నుండే చెక్ డాం కాల్వ ద్వారా వ్యవసాయ భూములకు నీరును అందజేస్తున్నారని. ఈ కాలువకు ఆధారపడి సుమారుగా 3000 ఎకరాలు సాగు చేస్తున్నాము . అలాగే ఈ చెక్ డాం పూర్తిగా మరమ్మతులకు గురైంది.ఈ డామ్ కట్టి సుమారుగా 25 సంవత్సరాలు అవుతుంది.కానీ అప్పటినుంచి ఇప్పటివరకు పట్టించుకునే నాధుడే లేరు. ఇప్పుడు ఖరీఫ్ మొదలవడంతో.ప్రభుత్వాలు మీద అధికారుల మీద నమ్మకం పోయి. రైతులమంత కలిసి సొంతగా మరమ్మత్తులు చేసుకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, మా రైతులు బాధను అర్థం చేసుకొని , ఈ సమస్యను పరిస్కారించే దిసగ తక్షణ చర్యలు తీసుకోవాలని మేమంతా కోరుకుంటున్నామని పత్రికా ద్వారా తెలియజేస్తున్నామని అన్నారు.





# జనాభా నిర్వహణ విధానంపై గ్రామ సభ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో జనాభా నిర్వహణ విధానంపై పంచాయతీ సెక్రెటరీ శివనాగ లక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ సచివాలయంలో గ్రామసభ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు,పీసా కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేపట్టిన అనేక కార్యక్రమాల్లో ఒకటి ం రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించాలనే ఆలోచన, సామాజిక నిర్మాణంలో చోటుచేసుకుంటున్న మార్పులు ం తగ్గుతున్నా కుటుంబ పరిమాణం, వృద్ధుల సంఖ్య పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల, మరియు పని వయస్సు గల ప్రజల జీవనశైలిలో మార్పులు వల్ల ప్రజల అవసరాలు, ఆశయాలు మారుతున్నాయని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలకు ప్రతిస్పందించే విధంగా వ్యూహాలు మరియు విధానాలను అభివృద్ధి చేయడం అత్యంత అవసరం.

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర అభివృద్ధి నమూనాలో భాగంగా, ఈ సర్వే రాష్ట్ర జనాభా సమతుల్యతపై ప్రజల అభిరుచులు, అవసరాలు మరియు అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సర్వే ద్వారా మీరు మీ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఇవి ప్రభుత్వానికి కుటుంబాలకు అవసరమైన మద్దతు, ఆరోగ్య సేవల మెరుగుదల అవసరం, మరియు పిల్లలు, మహిళలు, వృద్ధులు వంటి వర్గాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయంలో అవగాహన కలిగించడంలో సహాయపడతాయి. అదే విధంగా, ఈ సర్వే యువత తమ భవిష్యత్తును ప్రణాళికాబద్ధంగా నిర్మించుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, ఉద్యోగస్తులు తమ పని మరియు కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతును అందించడంలో కూడా దోహదపడుతుంది.

ఈ సరళమైన ప్రశ్నావళిని (మొత్తం 9 ప్రశ్నలు) నింపేందుకు మీరు కొన్ని నిమిషాలు కేటాయించాలని మనవి. మీ అభిప్రాయం నేరుగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది, ఇవి మన గ్రామాలు, పట్టణాలు మరియు కుటుంబాల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మనమందరం కలసి, ప్రజల అవసరాలను లక్ష్యంగా ఉంచుకున్న విధానాన్ని రూపొందిద్దాం ం ఇది మరింత బలమైన, ఆరోగ్యవంతమైన, మరియు పరస్పర శ్రద్ధ కలిగిన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు దోహదపడుతుంది అని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో తగ్గి రామారావు, పేసా కమిటీ సభ్యులు సిందేరి కర్రయ్య, వార్డు సభ్యులు తగ్గి కృష్ణారావు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫర్ అసిస్టెంట్ పాత్రుడు,సర్వేయర్ బుజ్జిబాబు, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, మహిళా పోలీస్ శాంతి, వీఆర్పీ వివేకానంద దొర వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్ పర్యవేక్షణలో యోగా





**ములగాడ, పెన్ పవర్, జూన్ 11 :**ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి భీమునిపట్నం వరకు 27 కిలోమీటర్లు దాదాపు 5 లక్షల మంది తో గిన్నిస్ బుక్ ఆ ఆఫ్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చేరేటట్లు నుండి మన వార్డుల్లో ఆయా ప్రదేశా ల్లో యోగా కార్యక్రమాలు మొదలైనవి ముఖ్యం గా ములగాడ మండలం 58 మరియు 59 వార్డుల ఆంజనేయస్వామి గుడి వద్ద బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్ పర్యవేక్షణలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొలిమేర శ్రీనివాస్ దాడి రమేష్ కొక్కిలిగడ్డ విజయబాబు లక్కరాజు రామకృష్ణ మల్లా రవి తెపల సతీ ష్ .గుర్తులు సతీష్ వసుంధర పరిమి కృష్ణ జీలకర్ర భువనేశ్వరి ఇతర పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొని యోగా కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించినారు.మాధవ్ చాలా రకాల యోగాసనాలు ప్రదర్శించి అందరి చేత చేయించినారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని యోగ ప్రతి ఒక్కరూ చేయాలని ప్రపంచాన్ని యోగ లోకి తీసుకొచ్చి ప్రపంచ మానవ పౌరులు అందరు కూడా కలిసిమెలిసి ఉండేలా చేయాలని వివరిం చినారు తదనంతరం అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నారు.

# మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల బిల్లులు,వేతనాలు వెంటనే చెల్లించాలి

### రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి






**చోడవరం పెన్ పవర్ జూన్ 11:**మధ్యాహ్న భోజన పథకం కార్మికుల బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని చోడవరం లో నియోజకవర్గ స్థాయి లీడర్లు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు విడుదల చేయకపోతే విద్యార్థులకు వంట ఎలా చేసి పెట్టాలని ఆమె ప్రశ్నించారు. స్కూల్ రీఓపెన్ రోజుకి కూడా పెండింగు లో ఉన్న బిల్లులు విడుదల చేయకపోతే అప్పులు తెచ్చి పథకాన్ని నిర్వహించలేమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి నెల 20 తారీకు లోపు బిల్లులు వేతనాలు ఇచ్చే వారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూడు నెలలు, నాలుగు నెలలు బిల్లులు రావడం లేదని ఆమె ఆరోపించారు.అప్పుల ఉబిలో కార్మికులు కూరుకుపోయారని అరువులు ఇచ్చే సావుకరుల దగ్గర నుండి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆమె వాపోయారు.రకరకాల మెనూ పేరుతో కార్మికులపై ఒత్తిడి తీసుకొస్తున్న ప్రభుత్వాలకు సకాలంలో బిల్లులు విడుదల చేయాలని కనీస ఆలోచన లేకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పెండింగ్ వేతనాలు,బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి నాయకులు ఎస్ అమ్మాజీ, బి ఉమా, కె నాగమణి, ఓ దేవుడమ్మ, ఆర్ బుచ్చి రాజమ్మ, ఎం దేవి,వరలక్ష్మి, రాజులమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.....

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం నైతిక బాధ్యతగా తీసుకోవాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన మొక్కలను సచివాలయం కేంద్రం వద్ద పంచాయతీ కార్యదర్శి శివ నాగలక్ష్మి ఆధ్వర్యంలో మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, వార్డు సభ్యులు తగ్గి కృష్ణ, పేసా కమిటీ సభ్యులు సిందేరి కర్రయ్య, మొక్కలను నాటడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భావితరాల భవిష్యత్తు కొరకు తప్పనిసరిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫర్ అసిస్టెంట్ పాత్రుడు, మహిళా పోలీసు భారతి, వీఆర్పీ వివేకానంద దొర, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను సత్ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే

శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 11 :** బిడ్డలను సత్పరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు విస్మరించకుండా స్వీకరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరంలో నూతనంగా నిర్మించిన మోదకొండమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన దేవనాథ స్వామీజీ భక్తులను ఉద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు. ప్రతి మనిషిలోనూ సత్వతమో రజోగుణాలు ఉంటాయని మన ఆహారపు అలవాట్లు నడవడికను బట్టి వాటి గుణగణాలు వర్తించ బడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సాత్విక గుణాన్ని అలవర్చుకోవాలి అన్నారు. గిరిజన విద్యార్థుల సైతం ఆహారపు అలవాట్లను నియంత్రించుకుంటే వేద వేదాంగాలను సులువుగా అభ్యసించగలుగుతారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వికాస తరంగిణి సేవలను కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల కృష్ణదేవిపేటలో నిర్వహించిన సామూహిక వివాహాలకు స్వయంగా చిన్న జీయర్ స్వామి హాజరుకావటం వారందరి పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రతి మనిషికి తిండి కన్నా త్రాగునీరు ఎంతో ముఖ్యమని అటువంటి రక్షిత మంచినీటిని ఏజెన్సీ ప్రాంతంలో అందించే దిశగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో త్రిదండి స్వామీజీ సంకల్పించడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగానే గతంలో పాడేరులో రక్షిత త్రాగునీటి పథకాన్ని స్వామీజీ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే మనీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసి గిరి యువతకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. అన్యమతస్తుల మాయలో పడి మతమార్పిడి చెంది జీవితాలను నాశనం చేసుకోవద్దని హితబోధ చేశారు. అన్య మతస్తులైన బ్రిటిష్ వారిని అల్లూరి సారధ్యంలో గిరిజనులు ఎదిరించి పోరాడిన ఘన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని దాన్ని అలాగే కొనసాగించాలని పిలుపునిచ్చారు. మోదకొండమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. మోదకొండమ్మ తల్లి ఆలయ ధర్మకర్త డివిడి ప్రసాద్ దంపతులను స్వామీజీ సత్కరించి ఆశీర్వదించారు. అలాగే నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రత్నాల సూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచ్ లు, మహిళలు పాల్గొన్నారు.



# రజస్వల వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 11. పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం మండలంలో దర్శినిగూడ గ్రామానికి చెందిన పువ్వల రాజ్ కుమార్, అంజలి దంపతులు ఆహ్వానం మేరకు పువ్వల వారి రజస్వల మహొూత్సవానికి హాజరై అశ్వని.ని ప్రభుత్వ విప్ %డ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆశీర్వదించారు.

ఆమె వెంట నాయకులు బిడ్డిక పద్మావతి, కొండలరావు, మంజువాణి, నాగమణి, పురుషోత్తం నాయుడు, రాంబాబు, సింహాచలం, శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# వారి ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదు.....

- జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర.....






**నాతవరం, పెన్ పవర్ (జూన్ 11) :** మండలంలో గల లక్ష్మీపురం గ్రామంలో రోడ్డు వేయడం కోసం ఇల్లు ఖాళీ చేయాలని తాను ఒత్తిడి, దౌర్జన్యం చేస్తున్నానని వస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర వెల్లడించారు. ఓ యూట్యూబ్ ఛానల్లో పేదల ఇళ్లను రోడ్డు వేయడం కోసం ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారని వస్తున్న కథనంపై ఆయన తీవ్రంగా స్పందించారు. వాస్తవానికి అది ప్రభుత్వ స్థలమని,రోడ్డు వేయడం కోసం ఇప్పటికే నాతవరం తహశీల్దార్ చర్యలు చేపట్టారన్నారు.దీంతో సదరు వ్యక్తులు ఆ స్థలంలో రాత్రికి రాత్రే పాకను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరు వ్యతిరేకంగా ప్రవర్తించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకొని వార్తా కథనాలు ప్రచురితం చేయాలని, కావాలని,కక్షపూరిత వార్తలు ప్రచురిస్తే కోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రింతాడా లో జనాభా నిర్వహణపై గ్రామసభ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 11:**రాష్ట్రంలో జనాభా సమతుల్యత సాధించే దిశగా జనాభా నిర్వహణ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయితీలో ప్రత్యేక గ్రామసభ ను సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగింది.పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ...జనాభా నిర్వహణ విధాన రూపకల్పనలో పంచాయితీ ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ప్రజల అభిప్రాయాలు తెలిపేలా అవగాహన కోసం గ్రామసభ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఇందు కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తొమ్మిది ప్రశ్నలకు సంబంధించి ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ఈ నెల 20వ తేదీలోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు, అందులో భాగంగానే ప్రజల నుంచి విలువైన సూచనలు సలహాలతో కూడిన అభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ జగన్నాధం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల గురించి సమీక్షించారు.

ప్రభుత్వం చేపట్టే జనాభా నిర్వహణ విధానం ద్వారా జనాభా సంతుల్యత సాధించే దిశగా అధికార సిబ్బంది సర్వే చేయాలని అధికార సిబ్బందికి సూచించారు. ఈ సర్వేలో ప్రజలు భాగ్యస్యములై తమ అభిప్రాయాన్ని తెలపాలని ఉపసర్పంచ్ ప్రజలను కోరారు. ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు... అనంతరం ఉపాధి హామీ పథక సిబ్బంది,సచివాలయం అధికార సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ప్రజలతో కలిసి సర్పంచ్ ఉప సర్పంచ్ కార్యదర్శి మొక్కలు నాటారు...

## సాగర్ నగర్ - ఎండాడ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని గంటా



**బిమిలి, పెన్ పవర్, జూన్ 11** :సాగర్ నగర్ సన్ క్యాంపస్ నుంచి ఎండాడ మెయిన్ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సీసీపీ ప్రభాకర్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మిలతో కలిసి రోడ్డు పనుల ప్రగతిని బుధవారం ఆయన పరిశీలించారు. సాగర్ నగర్ నుంచి రుషికొండ వరకు బీచ్ రోడ్డు పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించే 1.9 కిలో మీటర్ల పొడవున ఇంటర్ కనెక్టింగ్ రోడ్డును 60 అడుగులకు విస్తరించడానికి రూ.7 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాలుగు ప్యాకేజీలుగా నిర్మించనున్న రోడ్డు విస్తరణకు మధ్యలో ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూమిని సేకరించను న్నారు. సాగర్ నగర్ సన్ క్యాంపస్ దగ్గర సేకరించాల్సిన భూమి గురించి అక్కడే ఉన్న ఇద్దరు స్థల యజమానులతో గంటా శ్రీనివా సరావు మాట్లాడారు. నష్టపోయే స్థలానికి నిబంధనల ప్రకారం త్వరితగతిన టీడీఆర్ లు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అభివృద్ధి కోసం స్థల సేకరణ అనివార్యమని, ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం లేదన్నారు. రోడ్డు విస్తరణ వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాడిసన్ బ్లూ ఎదురు రోడ్డు నుంచి ఎండాడ మెయిన్ రోడ్డు వరకు ప్రతిపాదించిన వి.ఎం.ఆర్.డి.ఎ. మాస్టర్ ప్లాన్ రోడ్డును కూడా గంటా పరిశీలించా రు. జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరా జు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, సారిపల్లి శ్రీనివాస్, మంగాదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి యాజమానీ భారతి రెడ్డి ఆంధ్రప్రదేశ్ మహిళా లోకానికి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి..

- మహిళల అవమానించిన సాక్షి టీవీ ని సాక్షి పత్రికను ప్రెస్ కౌన్సిల్ రద్దు చేయాలి టిడిపి మహిళలు డిమాండ్





**గాజువాక:పెన్ పవర్,జూన్ 11:**సాక్షి డిబేట్లో అమరావతి మహిళా లను అత్యంత జుగుప్సాకారంగా వ్యాఖ్యలు చేయించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని , వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సాక్షి డైరెక్టర్ భారతి రెడ్డిలు రాష్ట్ర మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని గాజువాక నియోజకవర్గ తెలుగు మహిళలు పాత గాజువాక జంక్షన్లో నిరసన ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గాజువాక టిడిపి మహిళలు సర్వశిద్ధి అనంతలక్ష్మి. సిగటాపు సుజాత. 78వ ఇన్చార్జ్ అడుసుమల్లి దీప్తి. అరుణకుమారి. మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి. గాజువాక మహిళా నాయకులు కాకి స్వరూప రాణి. ఎర్ర మధులత. గల్లా హరిత. గీత. బుజ్జమ్మ. ఐ టీడీపీ కొత్తపల్లి ఉషారాణి. లకోజ్ దేవి. నమ్మి ఉష. కనితి సన్యాసమ్మ. చల్లా చంద్ర. శ్వేత. పోలవరపు జ్యోతి. రాణి. ప్రమీల. లక్ష్మి. భాగ్యలక్ష్మి. కోరుకొండ ఉమా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు టిడిపి గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. 86వ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ. 65వ అధ్యక్షులు రట్టి వాసు. 75 వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు రాష్ట్ర టిడిపి నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు మొలకపల్లి పెంటయ్య. నంబరు పెద్దదేవుడు పోతున్న వెంకట్రావు తదితరులు సంఘీభావం తెలియజేశారు .

## ఆర్గనైజ్డ్‌గా పొదిలిలో ఉద్రిక్తతలు

**మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**తాడేపల్లి: పెన్ పవర్,జూన్ 11**మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న ఉద్రిక్తతలపై వైయస్ఆర్‌సీపీ స్పందించింది. ఇదంతా ఆర్గనైజ్డ్‌గా వ్యవహారమని, మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలోనే ఇదంతా జరుగుతోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

వైయస్ జగన్ పొదిలి వెళ్లింది పొగాకు రైతులకు మద్దతు తెలిపేందుకు. గిట్టుబాటు ధరల్లేక రైతులు అల్లాడిపోతున్నారు. వైయస్ జగన్ రాక నేపథ్యంలో జనం భారీగా తరలి వచ్చారు. నలుగురైదుగురు మహిళలను పెట్టి నిరసన చేయించింది టీడీపీ నాయకులే. తెనాలి పర్యటన సమయంలోనూ ఇలాగే చేశారు. జగన్ పర్యటనల్లో నిరసనలు జరిగేలా మంత్రి నారా లోకేష్ చేస్తున్నారు. పొదిలి వ్యవహారాన్ని లోకేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. నల్లబెలూన్లు ఎగరేయడం, చెప్పులు విసిరించడం ఆర్గనైజ్డ్ కాదా? జగన్ పర్యటనలు చేయకూడదా?. మీరు అధికారంలో శాశ్వతంగా ఉంటారా? అని అంబటి ప్రశ్నించారు.

పోలీస్ వ్యవస్థ టీడీపీ నాయకులకు అండగా ఉంది. వైయస్ఆర్‌సీపీ నేతలపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తోంది. ఇదంతా లోకేష్ ఆధ్వర్యంలోనే నడుస్తోంది ఆ వేధింపులు, బెదిరింపులు భరించలేక కొందరు బలవన్మరణానికి ప్రయత్నిస్తున్నారు. రాజుపాలెం మండలం పెదనెమలిపురికి చెందిన లక్ష్మీనారాయణ వైఎస్సార్‌సీపీ కార్యకర్త. ఆయన్ని గత కొన్ని రోజులుగా సివిల్ మ్యాటర్‌లో పోలీసులు వేధిస్తున్నారు. లక్ష్మీ నారాయణను సత్తెనపల్లి డీఎస్పీ బూతులు తిట్టారు. ఆ వేధింపులు భరించలేకనే ఆయన సెల్ఫీ వీడియో తీసి సూసైడ్‌కు ప్రయత్నించారు. ఆ వేధింపులు ఏస్థాయిలో ఉన్నాయో ఆ వీడియో చూస్తే అర్థమవుతుంది. రా బోయే రోజుల్లో కూటమి ప్రభుత్వంపై జనం తిరగబడతారు. తూటాలు ఉపయోగించే పరిస్థితి కూడా రావొచ్చు" అని అంబటి జోస్యం పలికారు.

## ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మలేరియా పిచికారి పనులు పూర్తి





- డిఎంఓ తులసి ఆదేశాలతో మలేరియా స్ప్రేయింగ్ పనులు.
- మండల మలేరియా అధికారి నాగేశ్వరరావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 11.**మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో డీఎంవో తులసి ఆదేశాలతో మలేరియా స్ప్రేయింగ్ పనులు పూర్తి చేశామని మండల మలేరియా అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలు 1,2 బాలికల పాఠశాలలు 1, 2, తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతి గృహాలలో మలేరియా స్ప్రేయింగ్ పనులు చేపట్టమని అన్నారు. కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యాధికారులు రమేష్, శిరీష ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల ప్రతి వసతి గృహాలలో మలేరియా స్ప్రేయింగ్ పనులు చేశామన్నారు. ఈనెల 8వ తారీకు మొదలుకొని 11 తారీకు వరకు మండల పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలో మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ఇదే విధంగా లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలకు వైద్యాధికారి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ముందస్తుగా మలేరియా పిచికారి పనులు చేయడం ద్వారా దోమల నివారణతో విద్యార్థిని, విద్యార్థులకు మలేరియా సోకకుండా ఉండే అవకాశం ఉందన్నారు. అన్ని వసతి గృహాలలో స్ప్రేయింగ్ పనులు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జె అశోక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చోడవరం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గున్న-ఎమ్మెల్యే









- లక్ష్మిపురం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం లో పాల్గున్ని స్వయంగా నాగాలిపట్టి దున్నిన ఎమ్మెల్యే
- చోడవరం నుండి పిఎస్ పేట
- వెళ్ళే ప్రధాన రోడ్ సుమారు కోటి రూపాయలు తో నిర్మించిన సీసీ రోడ్ ఓపినింగ్ కార్యక్రమం
- నిరు పేదలకు అన్నం పెట్టె అన్నా క్యాంటిన్ సుమారు 60 లక్షల నిధులతో శంకుస్థాపన
- కోటి 60 లక్షల వెలువైన ఎంఆర్ఓ ఆఫీస్ పునః ప్రారంభం లో పాల్గున్న ఎమ్మెల్యే

**చోడవరం పెన్ పవర్ జూన్11:**చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో శాసన సభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొని నేరుగా నాగలి పట్టి దున్నారు తదుపరి, చోడవరం నుండి పి ఎస్ పేట రోడ్ కోటి రూపాయల సి సి రోడ్ ఓపినింగ్ కార్యక్రమం లో పాల్గొని, అనంతరం అక్కడ నుంచి బైలుదేరి,60 లక్షల నిధులతో అన్నా క్యాంటిన్ కి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమం లో సిరపురపు రమేష్ , గునురు మల్లు నాయుడు , మండల పార్టీ అధ్యక్షుడు మచ్చీరాజు , టౌన్ పార్టీ అధ్యక్షుడు చిన్నా ,సకురు కోటేశ్వరరావు, రంగోలి రమణ , మజ్జి గౌరీ శంకర్, దేవరపల్లి వెంకట అప్పారావు , పప్పు శ్రీను, గర్ల్స్ హై స్కూల్ ఛైర్మన్ గుమ్మల సత్తిబాబు , వార్డు మెంబర్ సంతోష్ ,ఎస్సి సెల్ అధ్యక్షులు మళ్లీబాబు , ఎంపీటీసీ చిన్నా , వార్డు మెంబర్ దివ్య, బొగ్గు రమేష్ మరియు తెలుగు యువత దేవర రవికుమార్ మరియు వేగి శ్రీనివాస్ , పార్ధు శివాలయం ఛైర్మన్ గునూరు సురేష్, మరియు జెట్టి మాణిక్యం, కూటమి నాయకులు అందరూ కలసి పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు

ఫీజు రీయింబర్సుమెంట్, నిరుద్యోగ భృతిపై నిరసన



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 11:** రాష్ట్రంలో ఇటీవల నెలకొన్న విద్యా, ఉపాధి సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త విద్యార్థి, యువజన విభాగాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నాయి.పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఇచ్చిన పిలుపుతో, ఈనెల 13వ తేదీన (శుక్రవారం) జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కూటమి ప్రభుత్వం గత సంవత్సరం కాలంగా ఫీజు రీయింబర్సుమెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, అలాగే నిరుద్యోగ భృతి కల్పించకపోవడం, ఉపాధి అవకాశాలను నిర్లక్ష్యం చేయడం వల్ల యువత మోసపోయిందని పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో మోసానికి గురైన విద్యార్థులు, యువతకు అండగా నిలిచేందుకు ఈ నిరసన చేపట్టనున్నట్లు తెలియజేశారు. జిల్లా స్థాయిలోని యువజన, విద్యార్థి విభాగ నాయకులు పరస్పర సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజు కోరారు.

## కోటగున్నలు కాలనీలో ఉపాధి హామీ పథకంపై అవగాహన సదస్సు

కూటమి నాయకుల సమక్షంలో గ్రామస్థులకు పనుల కార్డులపై వివరణ





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 11 :-** చింతపల్లి మండలం, కుడుముసారి పంచాయితీలోని కోటగున్నలు కాలనీ గ్రామంలో బుధవారం జాతీయ ఉపాధి హామీ పథకంపై గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పాంగి సుబ్బారావు మాట్లాడుతూ, కొత్తగా పనుల కార్డులు నమోదు చేసుకోవాలని, అలాగే పనుల కార్డులకు సభ్యులను చేర్చుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పాంగి సుబ్బారావు గ్రామస్థులకు భరోసా ఇస్తూ, గ్రామస్థుల సమస్యల పరిష్కారంలో తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, వారి వెన్నంటి ఉండి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాంగి సుబ్బారావు, కొర్ర బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్ర గిరిబాబు, పాంగి మోహన్, తంబేలి నాగేశ్వరావు, పంచాయితీ సర్పంచ్ కొట్టిబాబు, మండల ప్రజా పరిషత్ సభ్యురాలు జి. పార్వతి, సాంకేతిక సహాయకుడు రాంబాబు, గ్రామీణ వనరుల వ్యక్తి కన్నబాబు, మాజీ మండల ప్రజా పరిషత్ సభ్యుడు సుబ్బారావు, పెస అధ్యక్షులు పి. ప్రసాద్, ఉప్పా అధ్యక్షులు కె. వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఓని పంక్షన్ లో విలేకరులు దింసా నృత్యాలు







**చింతపల్లి పెన్ పవర్ జూన్ 11 :-** చింతపల్లి టివి5 ఛానల్ రిపోర్టర్ నిమ్మగంటి సత్తిబాబు మనుమరాలు ఓని ఫంక్షన్, స్వగృహంలో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు తోటి చింతపల్లి జికే వీధి విలేకరులు మరియువ్యవసాయరైతులను టీవీ5సత్తిబాబుప్రేమతోఆహ్వానించారు, వారికి చక్కటి ప్రేమ విందు ఏర్పాటు చేశారు,

ఈ సందర్భంగా గిరిజన సాంప్రదాయదింసాడాన్సులతో అలరించారు, ఈ దింసా ఆటలలో చింతపల్లి జి కె వీధి విలేకరులు గిరిజన సాంప్రదాయ దింసా ఆటలో పాల్గొని ఎంజాయ్ చేశారు, ఈ కార్యక్రమానికి చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేశెట్టి సతీష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎస్ వన్ రాజు, తదితర విలేకరులు ఆహ్వానించిన టీవీ 5 సత్తిబాబుని అభినందించి తనమనవరాలును ఆశీర్వదించారు.

# "నరేంద్ర మోదీ నేతృత్వంలో 11 ఏళ్లు - సంక్షేమానికి, అభివృద్ధికి కొత్త ఒరవడి"

- కేంద్రం పథకాలే రాష్ట్ర అభివృద్ధికి బలమైన ఆధారం
- కొండంత అభివృద్ధి కేంద్రం నుంచే వచ్చింది: బోండ్ల చిరంజీవి, కాకూరు శేఖర్"
- 11 ఏళ్ల మోదీ పాలన -గిరిజన ప్రాంతాల నుంచి దేశ రక్షణ వరకూ అభివృద్ధి చైతన్యం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 11:** కేంద్ర ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు బొండ్ల చిరంజీవి, మండల అధ్యక్షులు కాకూరు శేఖర్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ఈ పదకొండు ఏళ్ల పాలనలో కేంద్రం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని వారు తెలిపారు.వారు మాట్లాడుతూ, "ప్రజలకు రాష్ట్రాలు చేసే అభివృద్ధి ఇసుమంత అయితే, కేంద్రం చేసే అభివృద్ధి కొండంత" అని పేర్కొన్నారు. ఉచిత రేషన్, %చీ=జు+ూ% ద్వారా ఉపాధి కల్పన, కిసాన్ సమ్మాన్ నిధి, పసల్ భీమా యోజన, కృషి సమయి యోజన వంటి పథకాల ద్వారా రైతులకు ఊతం అందించినట్టు తెలిపారు.అలాగే, వన్ నేషన్ వన్ రేషన్, జన్ ధన్ యోజన, ముద్రా లోన్స్, ఉజ్వల యోజన, జలజీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ వంటి పథకాలు మహిళలు, గ్రామీణ ప్రజలకు మేల్కొలిపే మార్గాన్ని అందించాయన్నారు.గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు, కాఫీకి కేంద్ర గుర్తింపు,కాఫీ రైతులకు కల్పించిన ప్రోత్సాహం వంటి చర్యలు గిరిజన అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారుపర్యాటక రంగంలో లంబసింగి, అరకు, మారేడుమిల్లీ ప్రాంతాల అభివృద్ధికి నేషనల్ హైవేలు, పర్యాటక ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని తెలిపారు. అలాగే, ఏజెన్సీ మండలాల్లో ఏకలవ్య పాఠశాలలు, గ్రామ సడక్ యోజన ద్వారా రహదారి నిర్మాణం, ఆరోగ్య మందిర్ వైద్యసేవలు వంటి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొనసాగుతున్నాయని చెప్పారు.నరేంద్ర మోదీ నాయకత్వం దేశాన్ని బలమైన వ్యవస్థగా తీర్చిదిద్దిందని పేర్కొంటూ, "ఈ పదకొండు ఏళ్లలో ప్రతి ప్రతిపక్షానికి కూడా నమ్మకాన్ని, ధైర్యాన్ని కల్పించిన నాయకత్వం మోదీదే" అని అన్నారు.ఈ సందర్భంగా 11 ఏళ్ల పాలనలో కేంద్రం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీజేపీ నేతలు బొండ్ల చిరంజీవి, కాకూరు శేఖర్ తెలిపారు.

# తల్లికి వందనం కాదు.. వంచన

- శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం
- మొత్తం పిల్లలు 87,41,885, ఇస్తామంటున్నది 67,27,164 మందికి మాత్రమే
- ప్రభుత్వం ప్రకటించిన నిధులు ప్రకారం చూస్తే 58 లక్షల మందికే
- అదికూడా పూర్తిగా ఇస్తారో లేదో? అయోమయం
- దాదాపుగా 29 లక్షల మంది పిల్లలకు మోసమే కదా?
- పథకం అమలుకు కావాల్సింది ఏడాదికి రూ.13,050 కోట్లు
- గత ఏడాది పూర్తిగా ఎగనామం , రెండేళ్లకు ఇవ్వాల్సింది రూ.26,100 కోట్లు
- ఈ ఏడాది రూ.8,745 కోట్లు ఇస్తామని ప్రకటన
- ఇది వంచన కాదా?



**తాడేపల్లి: ,పెన్ పవర్, జూన్ 11:** ఎన్నికల ముందు బడికి వెళ్లే ప్రతి పిల్లాడికి తల్లికి వందనం పథకం కింద రూ.15000 ఇస్తామన్న చంద్రబాబు..ఏడాది తరువాత వంచన చేస్తున్నారని శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకం అర్హుల జాబితా, ప్రకటించిన నిధులలో భారీ వ్యత్యాసం ఉండటం పట్ల ఆయన ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. బొత్స సత్యనారాయణ ఏమన్నారంటే..

ఎన్నిలకు ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పథకాల పేరుతో ప్రజలకు హామీలుఇచ్చి, వాటిని అమలు చేయకుండా ఏడాదికాలంపాటు చంద్రబాబు కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, అరాచకంగా పరిపాలన చేసింది. ఏడాది పాలన తర్వాత కూడా, చేసిన వాగ్దానాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి కనిపించడంలేదు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. తల్లికి వందనం అమలు చేసేస్తున్నామంటూ కూటమి ప్రభుత్వం జారీచేసిన ప్రకటన చూస్తే ప్రజలను ఏరకంగా వంచిస్తున్నారో అర్థం అవుతోంది. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం, ప్రతిఏటా క్రమం తప్పకుండా అమలవుతుంటే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని రద్దుచేసి గత విద్యాసంవత్సరంలో తల్లులకు డబ్బులు ఇవ్వకుండా ఎగనామం పెట్టారు.

రాష్ట్రంలో మొత్తంగా ఉన్న పిల్లలు 87,41,885, కాని ప్రభుత్వం 67,27,164 మంది మాత్రమే ఇస్తామంటోంది. తీరా ప్రకటించిన డబ్బులు చూస్తే కేవలం 58 లక్షల మందికే. ఇది మోసం కాదా? వంచన కాదా?

యూడీఐఎస్ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదువుకుంటున్న విద్యార్థులు దాదాపుగా 87,41,885 మంది ఉన్నారు. చంద్రబాబునాయుడు తన మేనిఫెస్టోలో ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. దీని ప్రకారం మొత్తంగా ఏడాదికి ఇవ్వాల్సింది రూ.13,050 కోట్లు. గత ఏడాది ఈ పథకానికి ఒక్కపైసా ఇవ్వలేదు.

గత ఏడాది బకాయిలతో కలిపి ఈ ఏడాది చెల్లించాల్సింది రూ.26,100 కోట్లు. కాని, ఈ ఏడాది రూ.8,745 కోట్లు మాత్రమే ఇస్తున్నట్టుగా విద్యాశాఖ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. ఒక్కో విద్యార్థికి రూ.15వేలు ఇస్తే, ఈ డబ్బులు కూడా సంపూర్ణంగా ఇస్తే కేవలం 58 లక్షల మందికే సరిపోతాయి. అంటే 29 లక్షల మంది పిల్లలకు ఎగనామం పెడుతున్నట్టేగా?

మరోవైపు వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రాంతం, మతం, కులం, పార్టీలు చూడకుండా అందరికీ పథకాన్ని వర్తింప చేస్తే, ఈ ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు మాత్రమే పథకాన్ని వర్తింపుచేస్తామని విద్యాశాఖమంత్రి చెప్తున్నారు. ఇది చాలా దారుణం. అలా చూసినాసరే ఒక్కో విద్యార్థికి రూ.15వేల చొప్పున రూ.10,090.75 కోట్లు ఇవ్వాలి, కాని రూ.8,745 కోట్లు మాత్రమే ప్రకటించడం చూస్తే ఇది మోసమే అని తేలిపోయింది.

ఈ అంకెలు చూస్తే ఏదోరకంగా మభ్యపెట్టేలా ప్రభుత్వ ధోరణి కనిపిస్తోంది. ఇది మహిళలను మోసం చేస్తున్నట్టు కాదా? తల్లులను వంచిస్తున్నట్టు కాదా? తల్లికి వందనం కాదు, ఈ ప్రభుత్వం చేస్తున్న వంచన ఇది.

# రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురి ప్రాణాలను కాపాడిన ఆండ్ర పోలీసులు





- డయల్ 100/112 కాల్కు స్పందించి ఇరువురి ప్రాణాలు కాపాడిన ఆండ్ర పోలీసులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 11 :**ఆండ్ర పోలీసు స్టేషనులో ఎస్ఐగా పని చేస్తున్న కే.సీతారాం డయల్ 100/112 కాల్ కు సకా లంలో స్పందించి,సంఘటనా స్థలంకు చేరుకొని, రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురి ప్రాణాలను కాపాడి, ఉద్యోగ బాధ్యత లను అంకితభావంతో నిర్వహించినందుకుగా ను ఎస్ఐ కే.సీతారాంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూన్11న ప్రత్యేకంగా అభినం దించారు.వివరాల్లోకి వెళ్ళితే.జూన్ 10, రాత్రి సుమారు 8గంటల సమయంలో ఆండ్ర పోలీసు స్టేషనుకు డయల్ 100/112కు బిరసాడవలన గ్రామ సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పై ప్రమాదం జరిగినట్లుగా సమాచారం అందిం ది. వెంటనే ఆండ్ర ఎస్ఐ కే.సీతారాం హూటా హూటిన పోలీసు స్టేషనుకు 8 కి.మీ. ల దూరం లో ఉన్న బిరసాడ వలస గ్రామ సమీపంలోని గ్రీన్ఫీల్డ్ జాతీయ రహదారి వద్దకు చేరుకొని, రహదారి ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో

ఇద్దరు వ్యక్తులు అపస్మారక స్థితిలో జాతీయ రహదారిపై పడి, రక్తస్రావం అవుతున్నన్నట్లుగా గుర్తించి, సమాచారాన్ని108కు అందించారు. రాత్రి కావడం, జాతీయ రహదారిపై ఎవ్వరూ కనబడక పోవడంతో సమీప గ్రామానికి వెళ్ళి,

గాయపడిన ఇరువురిని ఆసుపత్రికి తరలించేం దుకు సహాయాన్ని అందించాలని కోరారు. అనం తరం, గ్రామస్థులు, 108 సిబ్బంది సహకారంతో సహకారంతో గాయవడిన ఇరువురిని అంబులె న్సులో ముందుగా గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రధమ చికిత్స అందించా రు. వైద్యుల సూచనలతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆనుపత్రికి తర లించడంతో అనంతరగిరి మండలం రొంపల్లి పంచాయతీ గూడెం గ్రామానికి చెందిన

(1) గెమ్మెల రాంబాబు (2) గెమ్మెల అప్పలస్వా మి ప్రాణాలు నిలిచాయి. ప్రస్తుతం గాయపడిన ఇరువురి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నా రు.డయల్ 112/100కు సకాలంలో స్పందించి, గాయపడిన వ్యక్తులను త్వరితగతిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా, సమయస్ఫూర్తితో నిర్వహించి న ఆండ్ర ఎస్ఐ కే.సీతారాంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధం గా తమ కుటుంబ సభ్యుల ప్రాణాలు నిలిపిన ఆండ్ర ఎస్సైకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞ తలు తెలిపారు.

# వైయస్ జగన్ పర్యటనలో ఉద్దేశపూర్వకంగా హింసకు కుట్ర

- కిరాయి మనుషులతో టీడీపీ నేతలు రాళ్ళు రువ్వించారు
- ప్రకాశం జిల్లా వైయస్ఆర్‌సీపీ నేతల ఆగ్రహం
- వైయస్ఆర్‌సీపీ ప్రకాశంజిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ నేతలు
- జెడ్‌ప్లస్ కేటగిరి ఉన్న నేత కాన్వాయికి సమీపంగా అరాచక శక్తులు ఎలా వచ్చాయి?
- వైయస్ జగన్‌ను జనంలో తిరగనివ్వకూడదనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎంతగా కవ్వించినా ధైర్యంగా రైతుల పక్షనా నిలబడ్డ వైయస్ జగన్
- సంయమనంతో వ్యవహరించిన వైయస్ఆర్‌సీపీ శ్రేణులు
- పొగాకు రైతుల కోసం వచ్చిన వైయస్ జగన్‌ను అడ్డుకోవడం సిగ్గుచేటు
- ప్రకాశం జిల్లా వైయస్ఆర్‌సీపీ నేతలు

**ఒంగోలు: ,పెన్ పవర్, జూన్ 11:**మాజీ సీఎం వైయస్ జగన్ పొదిలి పర్యటనలో తెలుగుదేశం పార్టీ ఉద్దేశపూర్వకంగా హింసకు కుట్ర పన్నిందని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్‌సీపీ ప్రకాశం జిల్లా కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకులతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. టీడీపీ నేతలు కిరాయి మనుషులతో రాక్షసంగా వైయస్ జగన్ కాన్వాయిపై రాళ్ళు రువ్వి, ఉద్రిక్త పరిస్థితిని సృష్టించాలని ప్లాన్ చేశారని వారు మండిపడ్డారు. జెడ్‌ప్లస్ కేటగిరి ఉన్న నాయకుడి పర్యటన సందర్భంగా కాన్వాయికి అతి సమీపంలోకి అరాచకశక్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వైయస్ జగన్‌ను ప్రజల్లోకి తిరగనివ్వకూడదనే ఏకైక ఎజెండాతో కూటమి ప్రభుత్వం ఎటువంటి అరాచకానికైనా తెగబడుతోందని అన్నారు. ఎంతగా కవ్వించినా వైయస్ జగన్, పార్టీ శ్రేణులు ధైర్యంగా రైతుల పక్షాన నిలబడ్డారని, పొగాకు కొనుగోళ్ళపై సర్కార్ అలసత్వాన్ని నిలదీశారని అన్నారు. ఇంకా వారు ఏమన్నారంటే....

**పొగాకు రైతుకు భరోసా కల్పించారు: ఒంగోలు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**

మాజీ సీఎం వైయస్ జగన్ పొదిలి వేలం కేంద్రంలో పొగాకు రైతులను పరామర్శించారు. పొగాకు కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వంను నిలదీశారు. రైతులకు అండగా వైయస్ఆర్‌సీపీ నిలుస్తుందనే భరోసా కల్పించారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే నాయకుడు వైయస్ జగన్. అందుకే ఆయన సీఎం అయిన తరువాత రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో పొగాకు రైతులు గిట్టుబాటుధర లేక అల్లాడుతుంటే ప్రభుత్వం తరుపున మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించారు. పొగాకు రైతులకు అండగా ఉంటేందుకు పొదిలి వేలం కేంద్రంకు వస్తుంటే, టీడీపీ మహిళలను అడ్డం పెట్టకుని ఆయన పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించింది. చెప్పులు, రాళ్ళు విసిరి అరాచకం సృష్టించేందుకు తెగబడ్డారు.



రైతుల కోసం వచ్చిన ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం విడ్డూరంగా ఉంది. పొగాకు రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం నుంచి ప్రజల దృష్టిని మళ్ళించాలనే డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఈ రకంగా టీడీపీ కుట్రకు పాల్పడింది. ఈ రాష్ట్ర చరిత్రలో వైయస్ఆర్ తరువాత మహిళలకు అగ్రస్థానంలో నిలబెట్టిన నాయకుడు వైయస్ జగన్. రాష్ట్రంలో ఆయన పాలనలో మహిళలకే అధికశాతం పథకాలను అమలు చేశారు. ఈ రోజు తన ర్యాలీలో కూడా మహిళలను అడ్డం పెట్టుకుని టీడీపీ రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నా, ఆ మహిళలకు నమస్కారం చెస్తూ వెళ్ళిపోయారే తప్ప ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైయస్ జగన్ వస్తున్నారనే విషయం, ఆయన పర్యటన గురించి ముందుగానే తెలిసి, ఆయన కార్యక్రమాన్ని ఏదో ఒక విధంగా విఫలం చేయాలనే దుష్టతలంపుతోనే టీడీపీ ఈ రకంగా మహిళల ముసుగులో దిగజారుడు రాజకీయం చేసింది. పోటీ కార్యక్రమాన్ని నిర్వహించి, రాళ్ళు రువ్వడం ద్వారా భయాందోళనలకు గురి చేసిందని ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. .

**మార్కాపురం టీడీపీ ఎమ్మెల్యే నేతృత్వంలో కుట్ర: మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

పొగాకు కొనుగోళ్ళ విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపథ్యంలో రైతులను ఆదుకోవాలనే లక్ష్యంలో మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వచ్చి రైతులతో మాట్లాడారు. పొగాకు రైతులకు గిట్టుబాటు రేటు కల్పించాలని, ప్రభుత్వ పరంగా కొనుగోళ్ళు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే వైయస్ జగన్ పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహిళల నిరసనల పేరుతో రాళ్ళు రువ్వుతూ గందరగోళ పరిస్థితులను సృష్టించింది. ఈ రాళ్ళ దాడిలో పలువురు వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు, కొందరు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. టీడీపీ ఏదైనా నిరసనలు చేయాలంటే ప్రజాస్వామిక విధానాల్లో, శాంతియుత పద్దతుల్లో నిర్వహించాలే తప్ప ఈ రకంగా రైతుల గురించి మాట్లాడేందుకు వచ్చిన ప్రతిపక్ష నేత పర్యటనపై రాళ్ళ దాడి చేయడం దారుణం. మార్కాపురం టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలోనే కార్యకర్తలను రెచ్చగొట్టి, ఇటువంటి అరాచకానికి ప్రోత్సహించారు. అర్థరాత్రి రెండు గంటల సమయంలో ఆయన పొదిలిలో ఎందుకు తిరిగాడో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు డిమాండ్ చేశారు.

**టీడీపీ నేతలు సిగ్గుపడాలి: చుండూరి రవి, ఒంగోలు నియోకవర్గ ఇన్‌చార్జి**

కిరాయి మనుషలతో తెలుగుదేశం నాయకులు వైయస్ జగన్ పర్యటనపై రాళ్ళు రువ్వించారు. ఒక మంచి సమస్యపై లక్షలాది మంది రైతులకు మేలు చేయాలని వైయస్ జగన్ జిల్లాకు వస్తే, దానిని భగ్నం చేసేందుకు ప్రయత్నించారు. ఇందుకు టీడీపీ నేతలు సిగ్గుపడాలి. వ్యాపారులతో ప్రభుత్వం కుమ్మక్కు అవ్వడం వల్లే పొగాకు కు గిట్టుబాటు రేటు రావడం లేదు. ఇటువంటి దుష్ట సంస్కృతిని ప్రోత్సహిస్తే సమాజంలో అరాచకం మరింత పెరుగుతుందని చుండూరి రవి అన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను వాడుకోవడం సిగ్గుచేటు

**వైయస్ఆర్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం**

**టీడీపీ మహిళా కార్యకర్తలతో సాక్షి కార్యాలయాల మీద దాడులు**

**దిగజారుడు రాజకీయాలకు మహిళలను పావులుగా చేస్తున్నారు: వరుదు కళ్యాణి ఆగ్రహం**

**తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వరుదు కళ్యాణి**

**తాడేపల్లి: ,పెన్ పవర్, జూన్ 11:**కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైయస్ఆర్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న సాక్షి మీడియాపై మహిళలను ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలకు సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కేయాలనే దుర్మార్గమైన పాలనలో భాగంగానే మహిళలను ముందు పెట్టి కుటిల రాజకీయానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...

ప్రతిపక్ష నేత వైయస్ జగన్ ఎక్కడికెళ్లినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇది చూసి చంద్రబాబు, లోకేష్ ఓర్వలేక మహిళలను అడ్డం పెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెగబడ్డారు. వారి దిగజారుడు రాజకీయాలకు మహిళలను పావులుగా వాడుకుంటున్నారు. మహిళల నిరసన పేరిట సాక్షి కార్యాలయాలను టార్గెట్ చేసుకుని గడిచిన మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అరాచకాలకు టీడీపీ కుట్ర చేసింది. మహిళలను ఆర్థికంగా ఆదుకోవడం, రక్షణ కల్పించడం వంటివి చేయకపోగా వారిని అడ్డం పెట్టుకుని కుట్ర రాజకీయాలు చేయడం దారుణం. ఏలూరులో సాక్షి కార్యాలయం మీద దాడికి టీడీపీ కుట్ర చేసింది. ముందుగా మహిళా కార్యకర్తలను పంపించి, వారి వెనుక టీడీపీ కార్యకర్తలను పంపించి దాడులు చేయించింది. తిరిగి ఆ నెపం వైయస్ఆర్‌సీపీ మీదకు నెట్టాలని చూస్తున్నారు.

**రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు**

సాక్షి టీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడిన మాటలకు వైయస్ జగన్ క్షమాపణలు చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేయడం సిగ్గుచేటు. చంద్రబాబులా మహిళల గురించి ఏనాడైనా వైయస్ జగన్ చులకనగా మాట్లాడటం జరిగిందా? కోడలు మగబిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అని మహిళల పుట్టుకనే అవమానించేలా మాట్లాడిందే చంద్రబాబు. దానికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. వైయస్ జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లూ మహిళలకు అమ్మ ఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలతో అండగా నిలిస్తే, చంద్రబాబు తన కుట్ర రాజకీయాలకు మహిళలను వాడుకుంటున్నాడు. ఈ ప్రభుత్వంలో మహిళలకు కనీస రక్షణ కూడా లేదు. డైవర్షన్ పాలిటిక్స్‌తో ఎంతోకాలం ప్రభుత్వాన్ని నడపలేరు. ఇలాంటి కుట్రలు, వక్రీకరణలు ఎంతోకాలం సాగవని గుర్తుంచుకోవాలి. కూటమి మోసపు హామీలు నమ్మి మోసపోయామని ఇప్పటికే మహిళలు ఆందోళనగా ఉన్నారు. పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఏడాది కాలంలోనే రూ.1.58 లక్షల కోట్లు అప్పులు చేసిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఒక్క పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. మా ఐదేళ్ల పాలనలో చేసిన అప్పుల్లో 44 శాతం అప్పులు ఏడాదిలోనే చంద్రబాబు చేసేశాడు. మహిళలకు రక్షణ కల్పించలేని దుస్థితిలోకి కూటమి ప్రభుత్వం దిగజారిపోయింది. ఇప్పటికైనా చంద్రబాబు తన కుట్ర రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.